రైతుసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, సెప్టెంబర్ 28 : రూ.2లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి అపోహలు పెట్టు కోవద్దని, అర్హులైన రైతులందరికీ త్వరలోనే పూర్తిస్థాయిలో పెండింగ్‌లో ఉన్న రుణాలను ప్రభుత్వం చెల్లిస్తుందని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రైతులతో మహాజనసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అన్ని వర్గాలకు మేలు చేకూరే అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీని అక్టోబర్ 10వ తేదీలోగా రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. సొసైటీల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంతకుముందు మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విజ్ఞానదర్శిని స్టడీ మెటీరియల్‌ను మంత్రి జూపల్లి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ బాలయ్య, డీఈవో గోవిందరాజులు, తాసీల్దార్ అశోక్‌నాయుడు, ఎంపీడీవో గోపాల్‌రావు, విండో సీఈవో భాస్కర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ రవి, నాయకులు గోవర్ధన్ సాగర్, పుల్లారావు, రాముయాదవ్, భాస్కర్‌యాదవ్, చిన్న బాలరాజు పాల్గొన్నారు.

గుర్రం జాషువా, భగత్‌సింగ్‌కు నివాళి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 28 : వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రముఖ కవి గుర్రం జాషువా, స్వాతంత్ర్య పోరాటయోధుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాజరాంప్రకాశ్, కవి పండితులు గిరిరాజాచారి, నర్సింహ, బాలేమియా, పరమేశ్వరాచారి, మాదవాచారి, సత్యం, దేవన్ననాయుడు, బుచ్చన్న, ప్రజాప్రతిని ధులు రాములు, రాంరెడ్డి, రవి, షఫీ, తిరుపతయ్య, వెంకటస్వామి, ఎస్‌కే షఫీ ఉన్నారు.

వనపర్తి టౌన్ : నివాళులర్పిస్తున్న ఉద్యోగ జేఏసీ నాయకులు

అమరచింతలో..

అమరచింత, సెప్టెంబర్ 28 : భారతదేశ ముద్దుబిడ్డ సాహిద్ భగత్‌సింగ్ ఆశయసాధకు నేటి యువత కృషి చేయాలని అమరచింత మున్సిపల్ వైస్‌చైర్మన్ జీఎస్ గోపి, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మాజీ నేతలు ఆజయ్, రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం భగత్‌సింగ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు శ్యాంసుందర్, విజయ్ పాల్గొన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో..

గద్వాల రూరల్, సెప్టెంబర్ 28 : మండలంలోని అనంతపురంలో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని జరుపుకొన్నారు. కార్యక్రమంలో రైతాంగ సమితి జిల్లా అధ్యక్షుడు ఖాజ, ఉపాధ్యక్షుడు నాగరాజు, రైతులు వెంకటన్న, బాలయ్య, బాలకృష్ణ, అనంతప్ప పాల్గొన్నారు.

వనపర్తిలో..

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, ఎస్ డీం లా కళాశాలలో వేర్వేరుగా భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లా కళాశాల యాజమాన్య సభ్యులు భాస్కర్, న్యాయవాద విద్యార్థులు గోపాలకృష్ణ, అరవింద్, శరత్, భరత్, శివకుమార్, శేషన్న, సుభాష్, జాకీర్, సీపీఐ నేతలు రవీందర్, చందు, శివ, రమేశ్, రాము, రాజేశ్, మోహన్ ఉన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు, సెప్టెంబర్ 28 : పెబ్బేరు పట్టణంలో సుభాష్ చౌరస్తాలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి, నాయకులు అక్కి శ్రీనివాస గౌడ్, వెంకట్రాములు, వెంక టేశ్‌సాగర్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట, సెప్టెంబర్ 28 : మండలంలోని కనిమెట్ట ప్రాథమిక పాఠశాలలో శనివారం భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు పరమేశ్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయ సాధనలను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సుజాత, కళ్యాణి, వనజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని నిర్మాణాలు సీజ్

వడ్డేపల్లి : స్లాబ్‌కు రంధ్రాలు వేస్తున్న సిబ్బంది

వడ్డేపల్లి, సెప్టెంబర్ 26 : శాంతినగర్‌లో నూతనంగా నిర్మించిన భవనాన్ని అనుమతులకు మించి అంతస్థులు నిర్మించారని మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓ భవనానికి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని షాపులు నిర్మించారు. దీంతో శనివారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా నిర్మించిన స్లాబ్‌కు డ్రిల్లింగ్ మిషన్‌తో రంధ్రాలు చేశారు. అదేవిధంగా అనుమతులు లేని షాపులను సీజ్ చేశారు. దీంతో కొంత సేపు భవనం వద్ద ఉద్రిక్తత వాతావరణ నెలకొనగా ఎస్సై సంతోష్ అధికారుల చర్యలకు ఆటంకం కలింగచొద్దని భవన యజమాని, ప్రజలను అడ్డుకున్నారు. కాగ భవన యజమాని తాము అనుమతులకు దర ఖాస్తు చేసుకున్నామని అవి వచ్చేవరకు చర్యలు నిలపాలని అధికారులను కోరగా వారు వెనుదిరిగారు.

సమయపాలన పాటించాలి

గట్టు, సెప్టెంబర్ 28 : ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలనను పాటించాలని ఎంఈవో నల్లా డ్డి అన్నారు. శనివారం మండలంలోని మాచర్ల పీఎస్, చాగ దోణ ఎంపీపీఎస్‌ను ఆయన సందర్శించి పలు రికార్డులతోపాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట చాగదోణ కాంప్లెక్స్‌హెచ్ఎం మోహన్ డ్డి ఉన్నారు.

సిఫారసులు అమలు చేయాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 28 : వ్యవసాయ రంగంలో కొత్త వంగడాల సృష్టికర్త, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ అని, ఆయన సూచించిన సిఫారసులను అమలు చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ముందుగా ఎంఎస్ స్వామినాథన్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని విత్తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేసి హరిత విప్లవ పితమహుడిగా, భారతరత్న అవార్డు గ్రహీతగా స్వామినాథన్ నిలిచాడన్నారు. కార్యక్రమంలో విత్తన శుద్ధి కారాగార నిర్వహకుడు వినోద్‌కుమార్, వెంకటేష్, ఈశ్వర్ డ్డి, శ్రీనివాస్, రాహుల్, శివరాజు, శివశంకర్, అసిఫ్, షబ్బీర్, భాస్కర్, అరుణ, తదితరులు ఉన్నారు.

స్టేజీల వద్ద బస్సులు ఆపాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 28 : వనపర్తి– పెబ్బేరు ప్రధాన రూట్‌లలో ఉన్న ఆయా గ్రామాల స్టేజీల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని డిపో మేనేజర్ వేణుగోపాల్‌ను ఆయా గ్రామాల ప్రజలు కోరారు. వనపర్తి నుంచి పెబ్బేరుకు వెళ్లేందుకు సవాయిగూడెం, పెద్ద గూడెం, కిష్టగిరి, కిష్టగిరితండా, నాచహల్లి, కంచిరావులపల్లి స్టేజీలు ఉన్నాయని, అక్కడ ప్రయాణీకులు బస్సును ఆపేందుకు చేతులు ఎత్తిన ఆపడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డిపో మేనేజర్ వేణుగోపాల్ స్పందించి బస్సులు నిలపాలని డ్రైవర్లు, కండక్టర్లకు ఆదేశాలివ్వాలని ప్రయాణీకులు కోరారు.

తాసీల్దార్‌కు సన్మానం

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 28 : ఖిల్లాఘణపురం మండల నూతన తాసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సుగుణను శనివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిపాలన విధానంలో గ్రామ ప్రజలందరికీ బాధ్యతతో విధులు నిర్వహించి మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆమెను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్, దేవుజనాయక్, దామోదర్ డ్డి, బాల్ డ్డి, నాగేశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, నర్సింహారెడ్డి, బాలరాజు, నాగేందర్‌గౌడ్, రామ్‌శర్మ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఖిల్లా ఘణపురం, సెప్టెంబర్ 28 : మండలంలోని సూరాయపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనివాస్‌సాగర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి తెలియ జేశారు. మాజీ మంత్రి ఆదేశానుసారం బీఆర్ఎస్ నాయకులు మృతుడి ఇంటికి వెళ్లి శ్రీనివాస్‌సాగర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా మాజీ మంత్రి పంపించిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని మృతుడి భార్యకు అంద జేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ బాలస్వామి, పర మేశ్వరగౌడ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బండారు నారాయణ, విష్ణువర్ధన్ గౌడ్, నాగిరెడ్డి, మోహన్ ఉన్నారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి, సెప్టెంబర్ 28 : మండల కేంద్రానికి చెందిన బోరింగ్ రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబం దీనస్థితిలో ఉండడంతో గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం నేతలు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.9వేల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు.

మెటీరియల్ అందజేత

పెద్దమందడి, సెప్టెంబర్ 28 : మండలంలోని మద్దిగట్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల పద జాలానికి సంబంధించిన ప్రింటెడ్ మెటీరియల్‌ను శనివారం ఉపాధ్యాయుడు విష్ణుసాగర్ అంద జేశారు. అనంతరం ఎంఈవోలుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాణం విష్ణు, జయశంకర్‌లను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాజ్, రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

అయిజ, సెప్టెంబర్ 28 : మండలంలోని ఉప్పలలో ఎల్ఆర్ఎస్ దర ఖాస్తులను శనివారం అధికారులు పరిశీలించారు. ప్రభుత్వానికి దర ఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు, ప్లాట్ల వివరాలను తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదికను అందజేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఎల్ఆర్ఎస్‌లో అర్హులైతే ప్రభుత్వం అధికారికంగా క్రమబద్ధీకరించనున్నట్లు పేర్కొన్నారు.

డీఈఈసీఈటీ సెట్ గడువు పెంపు

గద్వాల టౌన్, సెప్టెంబర్ 28 : డీఈఐఈడీ, డీపీఎస్ఈ రెండు సంవత్సరాల కోర్సుకు సంబంధించి డీఈఈసీఈటీ సెట్‌కు దర ఖాస్తు చేసుకున్న అభ్యర్థుల క్రమపత్రాల పరిశీలన అక్టోబర్ 1వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. కావున అభ్యర్థులు ఆ రోజు ఉదయం 10గంటలకు మహబూబ్‌నగర్‌లోని డైట్ కళాశాలలో హాజరవ్వాలని సూచించారు.

పండ్ల తోటల పరిశీలన

మల్దకల్, సెప్టెంబర్ 28 : మండలంలోని తాటికుంటలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రైతులు సాగుచేస్తున్న పండ్ల తోటలను శనివారం ఎంపీడీవో ఆంజనేయరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద వచ్చే అన్ని రాకల బెనిఫిట్స్ వచ్చాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం గ్రామంలోని ఇండ్ల వద్ద ఏర్పాటు చేసుకున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

అయిజ, సెప్టెంబర్ 28 : పట్టణంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పీహెచ్‌సీలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రతిరోజూ కార్మికులు పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొనడంతో వారి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చైర్మన్ దేవన్న, కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ అశోక్ డ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ

అలంపూర్, సెప్టెంబర్ 28 : భద్రతా సామగ్రిని అవకాశాన్ని, అవసరాన్ని బట్టి చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని అలంపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. శనివారం అలంపూర్ మున్సిపాలిటీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సాంఘిక సంక్షేమ పథకాల అనుసంధానం, పీఈఈ కిట్లను కార్మికులకు అంద జేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, వార్డు ఆఫీసర్లు, నితీశ్, నర్సింహ, వెంకట్, రాములు, ఆంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

వార్డుల సంఖ్య పెంచాలి

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అయిజ, సెప్టెంబర్ 28 : అయిజ మున్సిపాలిటీలో ప్రస్తుతం ఉన్న 20 వార్డులను పెరిగిన జనాభా, ఓటర్ల సంఖ్య ఆధారంగా 30 వార్డులకు పెంచాలని బీజేపీ నాయకులు కమిషనర్ లక్ష్మారెడ్డిని కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భగత్ డ్డి, ప్రదీప్‌కుమార్, లక్ష్మన్న గౌడ్, లక్ష్మణాచారి ఉన్నారు.

రాజీమార్గంతో కేసులు పరిష్కరించుకోవాలి

- జిల్లా న్యాయమూర్తి సునీత

వనపర్తిటౌన్, సెప్టెంబర్ 28 : కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ సరియైన వేదిక అని జిల్లా న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్‌తోపాటు ప్రపంచ వినికిడి లోపం దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు, ఈఎన్‌టీ చెకప్‌ను నిర్వహించారు. న్యాయవాదులతోపాటు కోర్టుకు వచ్చిన కక్షిదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలు, బ్యాంకు రుణాలు, భార్యభర్తల గొడవలు, సివిల్ కేసుల వంటి సమస్యలతో మానసిక ప్రశాంతత లేకుండా పోతుందని, ఇరువురు కక్షిదారులు ఒక్క అడుగు కిందికి దిగి రాజీమార్గం ద్వారా కోర్టు కేసులు లేకుండా ఉండవచ్చన్నారు. నిర్వహించిన లోక్ అదాలత్‌లో వనపర్తి, అమరచింత కోర్టుల్లో 2,944 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యాయని, రూ.కోటి94, 896 కాంపోజిషన్ అవార్డు అయినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ జడ్జి రజిని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, వైస్ చైర్మన్ కృష్ణయ్య, జూనియర్ సివిల్ జడ్జి శ్రీలత, వై.జానకీ, న్యాయవాదులు ఉత్తరయ్య, శ్రీదేవి, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గద్వాల అర్బన్ : పత్రాలను అందజేస్తున్న న్యాయమూర్తి కె.కుషా

ఆత్మకూరు : లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న మెజిస్ట్రేట్ శిరీష

7,018 కేసులు పరిష్కారం

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 28 : జాతీయ లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె.కుషా సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా న్యాయ మూర్తి కె.కుషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. లోక్ అదాలత్ వేగంగా,తక్కువ ఖర్చుతో రెండు పక్షాల మధ్య అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు ఉత్తమ వేదికని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 7,018కి పైగా కేసులు పరిష్కరించామన్నారు. అనంతరం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో వివాహ సమస్యలు, డబ్బు వివాదాలు, రాజీ ద్వారా పరిష్కారమైన కేసుల వారికి ప్రత్యేక అవార్డులు అంద జేశారు. రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి రూ.8.85లక్షలు పరిహారం అంద జేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు గంట కవితాదేవి, పూజిత, ఉదయ్ నాయక్, బార్ అసోసియోషన్ ప్రెసిడెంట్ రఘురాం రెడ్డి, సెక్రటరీ షఫీవుల్లా, పీపీ వినోదా చారి, సీఐ నాగేశ్వర్ డ్డి, న్యాయవాదులు ఖాజ మైనొద్దీన్, ఇస్మాయిల్, వెంక టేశ్వర్ డ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, సెప్టెంబర్ 28 : ఆత్మ కూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. మెజిస్ట్రేట్ ఎస్. శిరీష్ నేతృత్వంలో 176 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో 147 అడ్మిషన్ కేసులు, 24 క్రిమినల్ కేసులు, 4 బ్యాంకు కేసులు, సివిల్ కేసులు ఉన్నాయి. అడ్మిషన్ కేసుల ద్వారా రూ.3లక్షల వెయ్యి, బ్యాంకు కేసుల ద్వారా రూ.9.05లక్షలు రికవరీ చేసినట్లు లోక్ అదాలత్ సభ్యులు దివాన్జీ అశోక్‌కుమార్, విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ ప్రతినిధులు రాణి, విద్యావతి, న్యాయవాదులు తిప్పారెడ్డి, రామేశ్వర్ డ్డి, గంగాధర్ గౌడ్, రాములు, ముక్తేశ్ ఉన్నారు.

ఉపన్యాస పోటీలో విద్యార్థుల ప్రతిభ

వీపనగండ్ల, సెప్టెంబర్ 28 : వారధి ఫౌండేషన్ సర్వశిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో 'చిన్న కుటుంబాలు ఆవశ్యకత' అనే అంశంపై ఆన్ లైన్‌లో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అందులో మండలంలోని కల్వరాల జెడ్పీహెచ్‌స్ విద్యార్థులు రిషిత, సుమేర, భవిష్య జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై ప్రధానోపాధ్యాయుడు రాజవర్ధనాచారి, ఉపాధ్యాయులు జితేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- భూములు కోల్పోయిన రైతులకు రూ.20లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- డబ్బులు చెల్లించాకే పనులు చేపట్టాలి
- గణపసముద్రం పనులను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఖిల్లా ఘణపురం, సెప్టెంబర్ 28 : ఎన్నికల ప్రచారంలో గణపసముద్రం రిజర్వాయర్‌లో భూమి కొల్పోయిన రైతులకు ఎకరాకు రూ.20లక్షలు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన చెప్పి మాటను ఎమ్మెల్యే మేఘా డ్డి తప్పారని, ఇచ్చిన మాట ప్రకారం వెంటనే డబ్బులు చెల్లించి రిజర్వాయర్ పనులు చేపట్టాలని మాజీ ఎంపీపీ కృష్ణనాయక్, మాజీ జెడ్పీటీ సీ సామ్యనాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని గణపసముద్రంలో జరుగుతున్న పనులను భూములు కొల్పోయిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకొని నష్ట పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని రిజర్వాయర్ పనులను అడ్డుకున్నారు. పనులను అడ్డగించిన రైతులు, బీఆర్ఎస్ నాయకులపై నీటిపారుదల శాఖ ఏఈ వెంక ట్టేశ్వర్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కృష్ణనాయక్, మాజీ జెడ్పీటీసీ సామ్యనాయక్, మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్యలు బీఆర్ఎస్ నేతలు, రైతులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడే ఉన్న ఏఈ వెంక ట్టేశ్వర్లుతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సై సురేశ్‌గౌడ్‌కు ఏఈ వెంక టేశ్వర్లు తప్పుడు సమాచారం ఇవ్వడంతో అగ్రహం వ్యక్తం చేసిన కృష్ణనాయక్ డీఈ నరేందర్‌కు ఫోన్ చేసి పూర్తి విషయాలు ఎస్సైకి వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ 2022లో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి నిరంజన్ డ్డి గణపసముద్రం రిజర్వాయర్ పనులకు నిధులు మంజూరు చేయించారని గుర్తుచేశారు. 2023లో ఎన్నికలు రావడంతో బీఆర్ఎస్ ఓటమి చెందగా ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ప్రచారంలో రిజర్వాయర్‌లో భూమి కొల్పోయిన రైతులకు ఎకరాకు రూ.20లక్షలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ప్రకారం రైతులకు నష్టపరిహారం రూ.20లక్షలకు బదులుగా రూ.25లక్షలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. డబ్బులు చెల్లించాకే పనులు చేపట్టాలని పేర్కొన్నారు. రైతులకు నష్టపరిహారం రానందుకే పనులను అడ్డగించడం జరుగుతుందని అంతేకాని వేరే దురుద్దేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అలుగు పనులు కొనసాగుతున్నాయని రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం ఇవ్వడం లేదని రైతులు అందోళన చెందుతున్నారు. వెంటనే ఎమ్మెల్యే, కలెక్టర్ స్పందించి రైతులకు నష్టపరిహారం విషయమై రైతులతో చర్చించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఏఈ వెంకటేశ్వర్లు వివరణ కోరగా ఎమ్మెల్యే ఆదేశానుసారం పనులు జరుగుతున్నాయని, పనులను అడ్డగించిన వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీలతోపాటు బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

ఏఈతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాలటౌన్, సెప్టెంబర్ 28 : అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన క్రీడా విభాగం ఆధ్వర్యంలో యువజనోత్సవాలను నిర్వహించారు. ముందుగా స్వామి వివేకనందా, భారతమాత చిత్రపటాలకు ఆయనతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌భాషా, డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు, భాస్కర్‌పాపన్న, హరి నాగ భూషణం, శంకర్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 28 : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎర్రవల్లి, ఇటిక్యాల ఎంఈవోలు అమీర్‌పాషా, వెంక ట్టేశ్వర్లు, ఎంపీడీవో అజర్‌మోహినుద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని ధర్మవరం పాఠశాలలో 68వ ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్–14, 17 వాలీబాల్ పోటీలు నిర్వహించగా వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ పోటీలకు 450 మంది విద్యార్థులు హాజరుకాగా అండర్–14 వాలీబాల్ విభాగంలో కేటీ దొడ్డి మండలం మొదటి బహుమతి సాధించగా, మల్దకల్ మండలం రెండో బహుమతి సాధించింది. అండర్ –17 విభాగంలో అయిజ మండలం మొదటి బహు